**BRICS పాలసీ ప్లానింగ్ డైలాగ్ (జులై 25-26, 2016)**

జులై 26, 2016

BRICS పాలసీ ప్లానింగ్ డైలాగ్ జులై 26, 2016 న భారత్ లోని బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నా లో విజయవంతముగా ముగిసింది. అంతర్జాతీయ పరిస్థితులపై వ్యూహాత్మక అంచనాలు మరియు రోజువారి దౌత్య వ్యవహారాలకు దూరంగా, ప్రతి దేశం లోని ప్రాంతీయ పరిస్థితులు మరియు అక్కడి పోకడలపై ఫలవంతమైన చర్చలు జరిగాయి. డేలిగేషన్లు అంతర్జాతీయ పాలన లో BRICS పాత్ర, BRICS ఫోరం లో కొనసాగుతున్న సహకారం మరియు BRICS దేశాలలోని రంగాలలో సారుప్యత పై కూడా చర్చించాయి. ఈ డైలాగ్ BRICS దేశాలు అనుసరిస్తున్న విదేశాంగ విధానాల రూపకల్పన మరియు అంచనాలలోని ఉత్తమ విధానాలను పంచుకొనెందుకు కూడా అవకాశం కల్పించింది. చర్చల యొక్క నాణ్యత మరియు వాటి పరిధి, ప్రపంచ జనాభా లో 43% జనాభా కలిగివున్న ఐదు అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థల బృందం అయిన BRICS గళం యొక్క ప్రాముఖ్యతను ధ్రువపరిచాయి.

2016 కు BRICS చైర్ గా, BRICS అంతర్గత సహకారాన్ని మరింత బలపరచాలన్న భారత్ లక్ష్యాన్ని చేరటానికి పాట్నాలో జరిగిన చర్చల ద్వారా ఆచరించనున్న ఈ క్రింది ఐదు-కోణాల విధానము దోహదపడగలదు:

1. BRICS సహకారాన్ని మరింత బలపరచి కొనసాగించటానికి సంస్థల నిర్మాణం
2. ఘోర్తలేజ మరియు ఉఫా సదస్సులలో గౌరవనీయులైన ప్రధాన మంత్రి చేసిన ప్రకటనలతో సహా, గత సదస్సులలో జరిగిన నిర్ణయాల అమలు
3. ప్రస్తుతం వున్న సహకార యంత్రాంగాల శక్తిని అనుసంధానం చేయటం
4. అన్వేషణ అనగా కొత్త సహకార యంత్రాంగాల అన్వేషణ; మరియు
5. కొనసాగింపు అనగా BRICS లో పరస్పరం అంగీకరింప బడిన సహకార యంత్రాంగాల కొనసాగింపు. క్లుప్తంగా, 'IIIC లేదా I4C' లక్ష్యాలు.

పాట్నా లో వుండగా, డెలిగేషన్ నేతలు గౌరవనీయులైన బీహార్ గవర్నర్ ను మరియు గౌరవనీయులైన ముఖ్య మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసారు.  కొన్ని డేలిగేషన్లు ఈ అవకాశాన్ని పాట్నా కు దగ్గరగా వున్ననలంద మరియు రాజ్గిర్ వంటి చారిత్రాత్మక స్థలాలను సందర్శిన్చాతానికి ఉపయోగించుకున్నారు.

పాట్నా లో జరిగిన ఈ సమావేసము BRICS పాద ముద్ర రాజధాని ఢిల్లీ ని దాటి పడేలా చేసింది మరియు ప్రజలలో BRICS పై అవగాహనను పెంచింది.

డేలిగేషన్లు వారికి అందించిన ఆతిధ్యానికి గాను బీహార్ రాష్ట్ర ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియచేసారు.

న్యూ ఢిల్లీ
జులై 26, 2016